# 19 బెట్టింగ్ యాప్‌లకు నోటీసులు

**బలగం టీవీ, హైదరాబాద్**

బెట్టింగ్ యాప్‌లపై మియాపూర్ పోలీసులు కొరడా ఝుళిపిస్తూ యాప్‌లను నడిపిస్తున్న యజమానులకు సోమవారం నోటీసులు పంపించారు. కోర్టులో మెమో దాఖలు చేశారు. బెట్టింగ్ యాప్‌లపై సీరియస్‌గా ఉన్న పోలీసులు ఇప్పటికే పలువురు సినీ హీరోలు, హీరోయిన్లు, సోషల్ మీడియాపై కేసులు నమోదు చేశారు. పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో 11 మందిపై కేసులు నమోదు కాగా, ఈ నెల 19న మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హీరో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్‌రాజ్‌తో సహా మొత్తం 25 మందిపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో సోమవారం కీలక ముందడుగు పడింది. మియాపూర్ పోలీ సులు 19 బెట్టింగ్ యాప్‌ల యజమానులను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. ఏ 23, జిగిల్ రమ్మీ డాట్ కామ్, యోలో 247, ఫెయిర్ ప్లే,జీత్ విన్, వి బుక్, తాజ్ 77, ధని బుక్ 365, 247, 3 365, 25 365, 3 365 జెట్ ఎక్స్, ప్యారీ మ్యాచ్, తాజ్ 777 బుక్, ఆంధ్రా 365 యాప్‌ల నిర్వాహకులను కూడా నిందితుల జాబితాలో చేర్చారు. కోర్టులో మెమో సైతం దాఖలు చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే కొంతమంది సెలబ్రెటీలు సోషల్ మీడియా వేదికగా తాము యాడ్ ప్రమోషన్ గతంలోనే ఆపేశామని వివరణ ఇచ్చుకుంటున్నారు. ఏది ఏమైనా బెట్టింగ్ యాప్‌లపై ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో దర్యాప్తు వేగవంతంగా కొనసాగుతోంది. త్వరలోనే యాప్ యాజమానులకు కూడా విచారించున్నట్టు తెలుస్తోంది.

# బైక్‌ను ఢీ కొట్టిన ట్రావెల్స్ బస్సు

- ర్యాపిడో బైక్ డ్రైవర్ మృతి

**బలగం టీవీ, హైదరాబాద్**

బైక్‌ను ఓ ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ర్యాపిడో బైక్ డ్రైవర్ మృతిచెందాడు. ఈ విషాద ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన షాదుల్లా(27) ర్యాపిడో బైక్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం 8:30 గంటల సమయంలో అతను యాక్టివాపై కొల్తూరు వైపు నుంచి తుర్కపల్లి లోని తన ఇంటికి వెళు తున్నాడు. ఈ క్రమంలో భారత్ బయోటెక్ సమీపంలో ఆర్‌కే ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఎదురుగా వస్తున్న యాక్టివాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ర్యాపిడో డ్రైవర్ తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. జీనోమ్ వ్యాలీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంపీల జీతాలు 24 శాతం పెంపు

**బలగం టీవీ, హైదరాబాద్**

ఎంపీల జీతాలు 24 శాతం పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పెంపు 2023 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తారు. పార్లమెంట్ సభ్యుల జీతాలు, డైలీ అలవెన్సెస్, పెన్షన్, అదనపు పెన్షన్‌లలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. వాటిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పార్లమెంట్ సభ్యుల జీతం రూ. లక్షగా ఉంది. దాన్ని ఏకంగా 1.24 లక్షకు పెంచింది. డైలీ అలవెన్సెస్‌ను రూ.2 వేల నుంచి రూ.2,500కు పెంచింది. మాజీ సభ్యులకు ప్రతి నెలా రూ.25 వేల పెన్షన్ అందుతోంది. దాన్ని రూ.31 వేలకు పెంచింది. మాజీ సభ్యుల అదనపు పెన్షన్‌లోనూ మార్పులు చేసింది. దాన్ని రూ. 2 వేల నుంచి రూ.2,500కు పెంచింది. ఈ పెంపు 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుందని తెలిపింది.

# మూడుగంటల పాటు శ్యామలను విచారించిన పోలీసులు

**బలగం టీవీ, హైదరాబాద్**

బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేసిన కేసులో విచారణ నిమిత్తం యాంకర్ శ్యామల పంజాగుట్ట పోలీస్టేషన్‌కు సోమవారం హాజరయ్యారు. ఆమెకు సుమారు మూడు గంటల పాటు విచారణ కొనసాగింది. తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో న్యాయస్థానం ఆమెను అరెస్టు చేయొద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే విచారణకు సహకరించాల్సిందిగా యాంకర్ శ్యామలకు సూచించింది.

# ఆందోళనతో అట్టుడికిన పార్లమెంటు

(మొదటి పేజీ తరువాయి)

ఆ నిబంధనను ఉపసంహరించాలని జెపి నడ్డా అన్నారు.. ఆ సమయంలో రాజ్యసభలోనే ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించాలని కోరారు.

డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరని, తాము రాజ్యాంగ పరిరక్షకులమే అని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. అధికార, ప్రతిపక్ష సభ్యుల నినాదాల మధ్య చైర్మన్ రాజ్యసభను వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు మంత్రి తన వ్యాఖ్యలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రణ్ దీప్ సుర్జేవాలా డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకుడు డికె శివకుమార్ రాజ్యాంగాన్ని మార్చాలని కోరలేదని ఖర్గే స్పష్టం చేశారు. కేవలం ఆర్ ఎస్ ఎస్, దాని చీఫ్ మోహన్ భగవత్ అలాంటి డిమాండ్ చేశారని పేర్కొన్నారు. జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు దగ్ధమైన అంశం సభలో ప్రస్తావనకురాకుండా అధికార పక్షం రభస చేస్తోందని ఖర్గే విమర్శించారు. అదే సమయంలో ముస్లింలను ఓబీసీలలో చేర్చడం ద్వారా, కర్ణాటకతో పాటు, తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వాలు దొడ్డి దారిన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని జేపి నడ్డా విమర్శించారు..నినాదాలు మార్మోగడంతో సభను 15 నిముషాల పాటు వాయిదా వేశారు. కాగా, లోక్ సభ ఉదయం, మధ్యాహ్నం కార్యకలాపాలు సాగలేదు. తర్వాత 2025 ఫైనాన్స్ బిల్లుపై సభ చర్చించింది.

# వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

**అసెంబ్లీ ఆవరణలో బీజేపీ ఎమ్మెల్యేలకు, మార్షల్స్ కి మధ్య వాగ్వాదం.**

అకాల వర్షంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యేలుమొక్కజొన్న కంకులు, మామిడికాయలతో అసెంబ్లీకి రాగా మార్షల్స్ వారిని అసెంబ్లీ లోపలికి అనుమతించలేదు. దీంతోదాంతో సభానియ మకాలకు గౌరవమిచ్చి కంకులు, మామిడికాయలలో మీడియా పాయింట్ వద్దకు చేరుకున్నారు. అక్కడా మార్గల్స్ వారికి అనుమతి ఇవ్వలేదు మార్జ ల్స్ తీరుపై మండిపడ్డ వీజేపీ నేతలు వారితో వాగారానికి దిగారు అదే సమయంలో ఆకాల వర్ణాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం మెటనే ఆడుకోవాలని డిమాండ్ చేశారు. కంకులు, మామిడి కాయలను బయట వదిలేసి అసెంబ్లీలో ప్రవేశించారు. అందులో రైతులకు ఆదుకోవాలని నిడనన

**పూర్తి రుణమాఫీ చేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన**

రైతు సమస్యలపై బీఆర్ఎస్ సభ్యులు అనెల ల్లీలో నిరసన చేపట్టారు. వీల్ల బ్యాడ్జీలు. ఏకా రులతో అసెంబ్లీలోకి వెళ్లి, పూర్తి రుణమా చేసి రైతులను అదుకోవాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.

అసెంబ్లీ ముట్టడి యత్నంసమస్యల పరిష్కారానికి జగిత్యాల జిల్లాకు చెందిన పసుపు రైతులు కనక్కా ను.రైతు సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీన ముట్టడించేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ ఎన్నికలో చేసిన హామీమేర రైతు రుణమాఫీ పూర్తిరాజసులు వేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. రైతులు అసంబ్లీలు వద్దకు వేడుకునే ప్రయత్నం చేయగా వీరిడి అడ్డకున్నారు. కొద్దిసేపు రైమా నేతలకు పోటీయలకు తోపు బాట అనగగా అంబ్లీ ఎదుట పరిస్థితి సబిక్షంగా మారింది. రైతులు తమ డిమాండ్లను అసెంబ్లీలో వినిపించేందుకు పట్టుబట్టడంతో.. చివరకు పోలీసులు వారిని అరెస్టు చేశారు.

తమ తమ నియోజకవర్గాల్లో వడగండ్ల వాన పంటలను ఊడ్చేసిందనీ, చేతికందే దశలో పంట రాళ్లపాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులకు ఆదేశాలిచ్చినట్టు తెలిపారు. అది పూర్తికాగానే పరిహారాన్ని అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్టు వివరించారు.

సోమవారం శాసనసభ జీరో అవర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని మాడ్గులలో వడగండ్ల వానకు నాలుగువేల ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని వివరించారు. కరెంట్ స్తంభాలు కూలిపోయి ఆయా గ్రామాల్లో కరెంట్ లేకుండాపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని కోరారు. తలకొండపల్లి, పండగొని చెరువు కట్ట తెగిపోయాయనీ, వెంటనే మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసుధన్‌రెడ్డి కూడా పంట నష్టపోయి రైతులను ఆదుకోవాలని కోరారు. బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ నిర్మల్‌లో ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. రైతులు కోర్టుల చుట్టూ తిరగలేకపోతున్నారని తెలిపారు.

# ఆశా వర్కర్ల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు ధర్నాలో పి.జయలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/- లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలన్నారు. ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలోరాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు రాష్ట్రంలో నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. దాంతో ఆనాటి హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఆశా యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి కొన్ని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని తెలిపారు.ఈ మేరకు ప్రింటెడ్ రిజిస్టర్స్ ఇచ్చారని, స్పూటం డబ్బాలు మోయటం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. అయితే ఇతర సమస్యలు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు.

ఈ సమస్యలు పరిష్కరించాలని నిరంతరం అనేక ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశాలు గురవుతున్నారని చెప్పారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని కోరారు. ఇక ఆశాల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధకాండకు, అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు. ఈ ముట్టడిలో యూనియన్ కోశాధికారి, పి గంగామణి ,ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి, వివిధ జిల్లాల నుంచి వచ్చిన వేలాది మంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కోఠి వైద్య ఆరోగ్యశాఖ కమిషనరేట్ ముట్టడికి వస్తున్న ఆశా వర్కర్లను కట్టడి చేయడానికి వందలాదిగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

టెయిన్ చేసేవారని ట్యాపింగ్ కోసమే దానిని ఉపయోగించేవారని దర్యాప్తులో పోలీసులు అధికా రులు కనుగొన్నారు. ప్రభాకర్ రావు ఇంటలిజెన్స్ ఓఎస్డీగా పూర్తి స్థాయిలో ట్యాపింగ్ మీదే పని చేసేవారని అంటున్నారు. ఇతరులు ఇచ్చిన వాంగ్మూలాలతో.. ప్రభుత్వం మారగానే కేసులు నమోదయ్యాయి.ట్యాపింగ్ సాక్ష్యాలను తారుమారు చేయడానికి మొత్తం హార్డ్ డిస్కుల్ని ధ్వంసం చేయడంతో ఇతర కాన్ఫిడెన్షియల్ సమాచారం కూడా డిలీట్ అయిందని కేసులు నమోదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ పరారీలో ఉన్నట్లుగా భావిస్తున్న ఇద్దరూ ముందస్తు బెయిల్ తో లేదా అరెస్టు నుంచి రక్షణ తీసుకుని నెలాఖరు లోగా లేదా ఆ తర్వాత అయినా ఇండియాకు తిరిగి రానున్నారు. దర్యాప్తునకు సహకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపులు చోటు చేసుకునే అవకాశాలను కొట్టిపారేయలేమని భావిస్తున్నారు.

# ఎంఎంటీఎస్ రైలు బోగీలో లైంగికదాడికి యత్నం

**బలగం టీవీ, హైదరాబాద్**

హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలు బోగీలో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ యువకుడు లైంగికదాడికి యత్నించాడు. అతన్ని ప్రతిఘటించిన బాధితురాలు కదులుతున్న రైలులో నుంచి కిందికి దూకేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన యువతి (23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఈ క్రమంలో సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ రైలులో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. ఆ బోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్ స్టేషన్ దిగిపోయారు. దీంతో బోగీలో ఆమె ఒక్కతే అయిపోయింది. గుర్తించిన ఓ యువకుడు (25) ఆమెపై అఘాయిత్యానికి ప్రయత్నించారు.

దీంతో అతని నుంచి తప్పించుకునే క్రమంలో బాధితురాలు కొంపల్లి సమీపంలో రైలు నుంచి బయటకు దూకింది. దీంతో ఆమెకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. యువతిని గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమోచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దుండగుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి

# మూసీకి ప్రక్షాళనకు నిధులు ఇస్తారా..? లేదా..?

**బలగం టీవీ, హైదరాబాద్**

మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది, దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు? అంటూ బిజెఎల్‌పి నేత మహేశ్వరరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం బడ్జెట్ పద్దులపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ మూసికి సంబంధించి నిధులు ఇస్తారా లేదా హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. మీరు మేనిఫెస్టోలో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..?, మూసి అభివృద్ధి తెలంగాణలో అంతర్భాగం కాదా? అని ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, గాంధీని వ్యతిరేకించే మీరు గాంధీ స్మృతివనంకి నిధులు ఇస్తారా లేదా తెలంగాణ ప్రజలకు చెప్పాలన్నారు. హైదరాబాద్‌కి సంబంధించినఅంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమని తెలిపారు.



## రాజన్నను దర్శించుకున్న జబర్దస్త్ ఫేమ్ అవినాష్..

**బలగం టీవీ , వేములవాడ**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం జబర్దస్త్ ఫేమ్ అవినాష్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి దర్శనం బాగా జరిగిందని,ప్రతి సంవత్సరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుంటున్నట్లు తెలిపారు..



## వడగండ్లకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**బలగం టీవీ , సిరిసిల్ల**

చందుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడి చిలుక పెంటయ్య కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు చందుర్తి మండల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వం సర్వే చేయించి నష్టపోయిన రైతుకు ఎకరాన 25 వేల రూపాయలు చెల్లించి రైతులని ఆదుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఒకవేళ స్పందించకపోతే రైతులందరం కలిసి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి , ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు పరికల బాపురావు, చందుర్తి మండల రైతు సంఘం అధ్యక్షులు మర్రి రాజు, మూడపల్లి మాజీ సర్పంచ్ అంజిబాబు, రేషన్ రామస్వామి, రవీందర్ రెడ్డి, గసికంటి పర్శరాములు,రాగుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ పేషెంట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

**-టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ , సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్షయ (టీ.బీ.) నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ టీబీ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు.వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని అన్నారు . టీబీ పేషెంట్ల పేషెంట్ల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. టీబీ రహిత గ్రామాలుగా శివంగాలపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు . ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కారుణ్య నియామకాల పత్రాలు అందజేత..

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 8 మందికి కారుణ్య నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పంపిణీ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలోని



ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.

కర్ర సాత్విక, తాటికొండ శ్రీజ, అనగందుల వెంకటేష్, ఆరుట్ల/ మధునాల స్నేహ, ఎస్ వెన్నెల, తీగల మంజులత, మల్లారపు సహజ, వోలాద్రి రక్షిత ల కు నియామక పత్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేసి, అభినందించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపాలని సూచించారు. వారి విద్యా అర్హతలు, వృత్తి నైపుణ్యం ఆధారంగా నియామకాలు చేశారు. తమకు కొలువులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగాలు పొందిన వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి..

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బలగం టీవీ ,రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

**-పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీ వెంటనే ఇవ్వాలి..**

**-సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్**

**బలగం టీవీ , సిరిసిల్ల**

పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 శాతం యారన్ సబ్సిడీని కాలయాపన చేయకుండా వెంటనే అందించాలని, ప్రభుత్వం ఉత్పత్తి చేయిస్తున్న చీరల వస్త్రానికి కార్మికులకు మెరుగైన వేతనాలు వచ్చే విధంగా కూలి పెంచలని సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్ అన్నారు.వస్త్ర పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద పవర్లూమ్ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగామూషం రమేష్ , జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడుతూ కష్టపడి పని చేసి బట్టనేసే పవర్లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం , అధికారులు సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.




పవర్లూమ్ కార్మికులకు రావలసిన 10% యారన్ సబ్సిడీ డబ్బులు అందించడంలో అధికారులు తీవ్రంగా కాలయాపన చేస్తున్నారని, వెంటనే కలెక్టర్ వారం రోజుల్లోపు కార్మికులకు రావలసిన సబ్సిడీ డబ్బులు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మికుల ఉపాధి , సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం , అధికారులు మహిళా పొదుపు సంఘాల చీరల ఆర్డర్ వస్త్రానికి కార్మికుల కూలీని ఎందుకు నిర్ణయించడం లేదని ప్రశ్నించారు ఇప్పటికైనా వెంటనే కార్మికులకు కనీసం రోజుకు 1000 రూపాయల వేతనం వచ్చే విధంగా చీరల కూలి నిర్ణయించాలని అదేవిధంగా గతంలో బతుకమ్మ చీరలకు ఇచ్చిన మాదిరాగా 10% సబ్సిడీని ఈ చీరలకు కూడా వర్తింపజేయాలని అన్నారు.

వారం రోజుల్లోపు సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే ఏప్రిల్ 1వ తేదీ తర్వాత ఏ రోజు నుంచి అయినా కార్మికులందరము పనులు బంద్ చేసి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్ , గుండు రమేష్ , కూచన శంకర్ , బెజుగం సురేష్ , సబ్బని చంద్రకాంత్ , మూషం శంకర్ , సబ్బని శ్రీకాంత్ , చంద్రశేఖర్ , రమేష్ , నరేష్ , లక్ష్మీనారాయణ , పోచమల్లు , సుదర్శన్ , రవి , రాజు , శ్రీనివాస్ , మల్లేశం , నర్సయ్య , శ్రీధర్ , వేణు , శేఖర్ , సతీష్ పవర్లూమ్ కార్మికులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో హైడ్రాకు 63 ఫిర్యాదులు

**బలగం టీవీ , హైదరాబాద్**

హైడ్రాకు సోమవారం ప్రజావాణిలో 63 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల అవసరాలకు ఉద్దేశించిన భూమిని స్థానికంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేస్తున్నారని, వాటిని కాపాడాలని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పాఠశాలలు, పిల్లలు ఆడుకునే స్థలాలను కూడా కొంతమంది కబ్జా చేసినట్లు ఫిర్యాదుల్లో ఆరోపించారు. అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు. ఫుట్‌పాత్‌లను, సర్వీసు రోడ్డులను వదలకుండా తోపుడు బళ్ల నుంచి ఏకంగా డబ్బాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని పలువురు పేర్కొన్నారు.



## ఆర్థిక సహాయం

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల ట్రాక్టర్ ఢీకొని సురకాని మల్లేశం మృతి చెందగా శ్రీనగర్ కాలనీ, స్కూల్ అడ్డా, బోయినిపల్లి గ్రామస్థుల తరుపున మృతుని బిడ్డ గీతిక పేరు మీద రూ.50000/ (యాభైవేల రూపాయలు) ఫిక్సిడ్ డిపాజిట్ చేసినారు. ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరు కృతజ్ఞతలు తెలిపిన మృతిని కుటుంబ సభ్యులు. సహకారం అందించిన వారిలో అనంతుల అంజయ్య, బొజ్జ ప్రభాకర్, పత్రి సంపత్, మెరుపుల గంగాధర్, మెరుపుల జలందర్, గుంటి జలందర్, మొగుళోజి శ్రీకాంత్, ఆనంతుల సాయికృష్ణ, నక్క ప్రశాంత్, ఆనంతుల పవన్ కళ్యాణ్, దుద్దెల నవీన్ తదితరులు ఉన్నారు.

### మహిళా క్రికెటర్లకు

## బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు



బలగం టీవీ, హైదరాబాద్

మహిళా క్రికెటర్లకు బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులను ప్రకటించింది. పేలవ ప్రదర్శన కనబరుస్తున్న సీనియర్లకు షాకిస్తూ.. ప్రతిభావంతులకు వార్షిక ఫీజు చెల్లించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. 2024-25కు గానూ పలువురు యంగ్‌స్టర్స్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్టు ఇచ్చింది బీసీసీఐ . మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు గెలుపొందిన యువకెరటం అమన్‌జోత్ కౌర్, టీ20ల్లో పునరాగమనం చేయడంతో పాటు వన్డేల్లోనూ అరంగేట్రం చేసిన హైదరాబాదీ క్రికెటర్ అరుంధతి రెడ్డి, కాంట్రాక్టు సాధించారు.

టిటస్ సాధు, ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌లు సైతం గ్రేడ్ సీ కాంట్రాక్టు దక్కించుకున్నారు. అయితే.. ఈమధ్యే వన్డేల్లో సెంచరీతో మెరిసిన హర్లీన్ డియోల్‌కు మాత్రం చుక్కెదురైంది. ఆమెతో పాటు మేఘనా సింగ్, దేవికా వైద్య, అంజలీ సర్వానీలకు కూడా కాంట్రాక్టు దక్కలేదు.

బీసీసీఐ ప్రకటించిన వార్షిక కాంట్రాక్టు 2024 అక్టోబర్ 1వ తేదీ నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు వర్తిస్తుంది. ఊహించినట్టుగానే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మలు తమ కాంట్రాక్ట్ నిలబెట్టుకున్నారు. గ్రేడ్ ఏలో ఉన్న వీళ్లకు బీసీసీఐ రూ.50 లక్షలు చెల్లించనుంది. ఇక 30 లక్షల విభాగమైన గ్రేడ్ బీలో డాషింగ్ ఓపెనర్ షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్, పేసర్ రేణుకా ఉన్నారు. గ్రేడ్ సీలో చోటు దక్కించుకున్న అమన్‌జీత్, స్నేహ్ రానా, శ్రేయాంక, రాధా యాదవ్, టిటస్ సాధులు వార్షిక ఫీజు కింద రూ. 10 లక్షలు ఆర్జించనున్నారు.

గ్రేడ్ ఏ - హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ.

గ్రేడ్ బీ - రేణుకా సింగ్ ఠాకూర్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్, షఫాలీ వర్మ.

గ్రేడ్ సీ - యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, టిటస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్‌జోత్ కౌర్, ఉమా ఛెత్రీ, స్నేహ్ రానా, పూజా వస్త్రాకర్.

# అద్భుతం చేసిన అశుతోష్

- ఉత్కంఠ పోరులో ఒక్క వికెట్ తేడాతో లక్నోపై ఢిల్లీ విజయం
- అర్ధ సెంచరీతో చెలరేగిన అశుతోష్



బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఉత్కంఠ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించింది. అశుతోష్ శర్మ(66 నాటౌట్) సూపర్ ఫిఫ్టీతో జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. విప్రజ్ నిగమ్(39), ట్రిస్టన్ స్టబ్స్(34)ల మెరుపులతో ఓటమి అంచు నుంచి బయటపడిన ఢిల్లీ.. చివరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు ఊహించని షాకిచ్చింది.

ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవరల్లో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. మిచెల్ మార్ష్(36 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లతో 72), నికోలస్ పూరన్(30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్స్‌లతో 75) విధ్వంసకర బ్యాటింగ్‌తో రాణించారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/42) మూడు వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/20) రెండు వికెట్లు పడగొట్టాడు. ముఖేష్ కుమార్, విప్రాజ్ నిగమ్, మిచెల్ స్టార్క్ తలో వికెట్ తీసారు.

అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసి గెలుపొందింది. అషుతోష్ శర్మ అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. విప్రజ్ నిగమ్(15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39), ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్(2/19), మనిమరణ్ సిద్దార్థ్(2/39), దిగ్వేష్ రతి(2/31), రవి బిష్ణోయ్(2/53) రెండేసి వికెట్లు తీసారు.

ఆఖరి ఓవర్‌లో మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశాన్ని రిషభ్ పంత్ చేజార్చాడు. దాంతో గెలవాల్సిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఓటమిపాలైంది. ఈ స్టంపౌట్ చేసి ఉంటే ఢిల్లీ ఆలౌటై.. లక్నో గెలిచేది. మరోవైపు అషుతోష్ శర్మ అసాధారణ బ్యాటింగ్‌తో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సంచలన విజయాన్నందించాడు.

## మా వాళ్లకు అస్సలు బౌలింగ్ చేయను

- ప్యాట్ కమిన్స్




బలగం టీవీ, హైదరాబాద్

తమ బ్యాటర్లకు అస్సలు బౌలింగ్ చేయనని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అన్నాడు. వారి బ్యాటింగ్ భీభత్సంగా ఉందని, వారిని ఎదుర్కోవడం బౌలర్లకు కష్టంగా మారిపోయిందని అభిప్రాయ పడ్డాడు. ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ 'నేను ఎట్టిపరిస్థితుల్లో మా కుర్రాళ్లకు బౌలింగ్ చేయను. వారి బ్యాటింగ్ అసాధారణం.. భీభత్సం. మేం 280 పరుగుల చేయడం నమ్మశక్యం కానిది. బౌలర్లకు ఇది చాలా కష్టంగా ఉంటుంది. కానీ భారీ స్కోర్ చేసినప్పుడు ఒక్క ఓవర్ కట్టడిగా వేసినా విజయం దక్కుతుంది. మేం మా కోర్ టీమ్‌ను అలాగే ఉంచుకున్నాం. ఇషాన్ కిషన్ అద్భుతంగా ఆడాడు. స్వేచ్ఛగా ఆడటానికి ప్రయత్నించాడు. ఈ సీజన్ కోసం మేం అద్భుతంగా సన్నదమయ్యాం. మా కోచ్‌ల పని తీరు కూడా అమోఘం. ఈ మ్యాచ్‌తో ఈ ఏడాది మిగిలిన ఆట ఎలా ఆడాలో మా కుర్రాళ్లు ఓ బ్లూ ప్రింట్ రూపొందించారు.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.



## 'కన్నప్ప' నుంచి కుమారదేవ శాస్త్రిగా శివ బాలాజీ పోస్టర్ విడుదల

బలగం టీవీ, హైదరాబాద్

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా... ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రతీ సోమవారం నాడు కన్నప్ప సినిమా నుంచి ఓ అప్డేట్ వస్తుండటం ఆనవాయతీగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ సోమవారం నాడు శివ బాలాజీ పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో శివ బాలాజీ 'కుమారదేవ శాస్త్రి' పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. శివ బాలాజీ ఓ ముని వేషంలో కనిపిస్తున్నారు. ఎంతో నేచురల్‌గా శివ బాలాజీ ఈ లుక్‌లో కనిపిస్తున్నారు.

ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ,మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు.



## తండ్రి అయిన కేఎల్ రాహుల్

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ తండ్రి అయ్యాడు. అతడి భార్య అథియా శెట్టి పండంటి ఆడబిడ్డకు సోమవారం జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అథియా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకుంది. 'ఆ దేవుడి అనుగ్రహంతో మాకు అమ్మాయి పుట్టింది' అంటూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టిందీ బాలీవుడ్ నటి. దాంతో, భారత క్రికెటర్లు, సినీ సెలబ్రిటీలు రాహుల్, అథియా దంపతులకు అభినందనలు చెబుతూ కామెంట్లు పెడుతున్నారు.

రాహుల్, అథియాలు 2023 జనవరి 23న పెళ్లి చేసుకున్నారు. ముంబైకి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖండాలలోని సునీల్ శెట్టి ఫామ్ హౌస్‌లో కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో రాహుల్, అథియా వివాహం జరిగింది. వీళ్లిద్దరూ 2019 నుంచి డేటింగ్‌లో ఉన్నారు. 2021లో రాహుల్, అథియా పుట్టిన రోజున ఇన్‌స్టాలో ఆమెను విష్ చేస్తూ ఫొటో షేర్ చేశాడు. దాంతో, వాళు ప్రేమలో ఉన్నామనే విషయం అందరికి తెలిసింది. ఆ తర్వాత రాహుల్, అథియా జంటగా పార్టీల్లో కనిపించారు. ఇద్దరి పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించాయి.ఖండాలలోని సునీల్ శెట్టి నివాసంలో కుటుంబ సమక్షంలో పెండ్లి చేసుకున్నారు.

## 'కన్నప్ప' ప్రయాణంతో శివ భక్తుడిగా మారిపోయాను

- మంచు విష్ణు

బలగం టీవీ, హైదరాబాద్

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ... "నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా... అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది" అని అన్నారు.

నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ... "కన్నప్ప లాంటి గొప్ప చిత్రంలో ఓ మంచి పాత్రను వేయడం నా అదృష్టం. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతకు ధన్యవాదాలు. మా అందరి కెరీర్ కన్నప్పకి ముందు... కన్నప్పకి తరువాత అన్నట్టుగా మారుతుంది. నా బర్త్ డే సందర్భంగా కన్నప్పను రిలీజ్ చేస్తున్నారు. విష్ణు నటన చూసి అంతా ఫిదా అవుతారు. మైండ్ బ్లోయింగ్ అనేలా సినిమా ఉంటుంది" అని అన్నారు. రఘుబాబు మాట్లాడుతూ... "కన్నప్ప'లాంటి చిత్రంలో నటించే అవకాశం రావడమే అదృష్టం. కన్నప్ప సినిమా అద్భుతంగా వచ్చింది. విష్ణు బాబు ఈ చిత్రంతో మరో స్థాయికి వెళతారు. ఇప్పుడే చెబుతున్నా... ఈ సినిమా గురించి ఎవరైనా ట్రోల్ చేశారంటే శివుడి ఆగ్రహానికి, శాపానికి గురవుతారు... గుర్తుపెట్టుకోండి. నేను చెప్పింది 100 శాతం జరిగి తీరుతుంది. ఎవరైనా సరే... ట్రోల్ చేశారంటే ఫినిష్!"" అని అన్నారు.

## ఏప్రిల్ 4న ఆదిత్య 369 దీ రీ రిలీజ్



బలగం టీవీ, హైదరాబాద్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను 4కే డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ – "నందమూరి బాలకృష్ణ గారు శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా రెండు విభిన్న పాత్రల్లో అద్భుతంగా నటించారు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. ఇప్పటి టెక్నికల్ హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా రీ రిలీజ్‌కి సిద్ధమైంది. మంచి థియేటర్లు లభించడంతో, ముందుగా అనుకున్న ఏప్రిల్ 11న కాకుండా ఏప్రిల్ 4వ తేదీనే రీ రిలీజ్ చేయాలని నిర్ణయించాం" అన్నారు.